ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 19 జులై, 2024 | పేజీలు : 5


## వివిధ బ్యాంకు శాఖల మేనేజర్ లతో సమీక్ష : కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రైతు రుణమాఫీ 2024 కు సంబంధించి జిల్లాలోని వివిధ బ్యాంకు శాఖల మేనేజర్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా కుటుంబానికి 2 లక్షల రూపాయల వరకు రుణ మాఫీ అమలుకు శ్రీకారం చుట్టిందని,అందులో భాగంగా గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించబోతున్నారని తెలిపారు.మొదటి దశలో రూ 1 లక్ష వరకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు.రుణమాఫీ కి సంబంధించిన నిధులు రైతు ఖాతాలలో జమ చేయటం లో ఎటువంటి సమస్యలు లేకుండా బ్యాంక్ మేనేజర్ లు వ్యవసాయ శాఖధికారులతో కలిసి పని చేయాలని సూచించారు.జిల్లాలో మొత్తం 30 వేల 1వంద 6 మంది రైతులకు రూ.171.76 కోట్లు మొదటి దశ రుణ మాఫీ కింద జమ చేయడం జరుగుతుందని,ఎలాంటి సమస్యలు తలెత్తే ఆస్కారం లేకుండా అధికారులంతా సమన్వయము తో పని చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ తో పాటు వివిధ బ్యాంకు శాఖాధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి



### కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రైతు భరోసా స్కీంపై ప్రజాభిప్రాయ సేకరణకు రైతు భరోసా అమలుపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీ బృందం శుక్రవారం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సమావేశం జరగనున్న బొమ్మకల్ బైపాస్‌లోని వి కన్వేన్షన్ హాలులో చేపట్టిన ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. వేదిక వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు చేశారు. సమావేశానికి హాజరుకానున్న రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులకు తగిన సీటింగ్ అరేంజ్‌మెంట్స్ చేపట్టాలని ఆదేశించారు. దీంతో పాటు విఐపిలు, ప్రెస్‌వారికి లంచ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసాపై ప్రజా సేకరణ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపిలు , ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లోటు పాట్లు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఏడిఏ రణధీర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారులున్నారు.

### ఏకకాలంలో రూ. 31వేల కోట్ల

# రుణమాఫీ చారిత్రాత్మకం

**ప్రజాపక్షం / ధర్మపురి :** రాష్ట్రంలోని రైతులందరూ సంతోషంగా ఉండాలని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు రుణమాఫీ హామీని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం మాఫీ చేయడం చారిత్రాత్మకమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని రైతాంగానికి రూ.లు ఒక లక్ష రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిన సందర్భంగా గురువారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు బాణసాంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ధర్మపురి నుండి తిమ్మాపూర్ గ్రామ రైతు వేదిక వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. నిధుల విడుదల కార్యక్రమంలో అడ్లూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని సియం, డిప్యూటీ సియం ప్రసంగాన్ని రైతులతో కలిసి అడ్లూరి వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రైతులకు ఏకకాలంలో రూ.లు 2లక్షల రుణాలను రద్దు చేసిన దాఖలాలు లేవని అది కాంగ్రెస్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమైందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు కూడా మాఫీ చేయలేకపోయిందని అన్నారు. పైగా అప్పుల కుప్పను మిగిల్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు నిబద్ధతతో రూపాయి రూపాయి పోగుచేసి రుణాలను మాఫీ చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15 లోపు పూర్తి స్థాయిలో రైతు రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. రైతును రాజు చేయాలనే సంకల్పంతో ఏకకాలంలో రూ.లు 31వేల కోట్లు రైతు రుణాలను తమ ప్రభుత్వం మాఫీ చేస్తుండడం చరిత్రలో చిరస్థాయిగా నిలవనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతం కుమార్ రెడ్డి, ఏడిఏ రాంచందర్, తహశీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో రవీందర్, కాంగ్రెస్ నాయకులు ఎస్. దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, చిలుముల లక్ష్మ ణ్, కుంట సుధాకర్, చీపిరిశెట్టి రాజేష్, సింహరాజు ప్రసాద్, మొగిలి, ఎస్. గణేష్, రఫియోద్దిన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి



### విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. వారానికి కనీసం రెండు రోజులు తప్పనిసరిగా మండలాలను సందర్శించాలని ముఖ్యంగా విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షణ జరుపాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశం మందిరంలో గురువారం మండల ప్రత్యేకాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్, వసతిగృహాలు, ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకితే అలాంటి ప్రాంతాలలో విస్తృతస్థాయిలోఓ నివారణ చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణమయ్యే పారిశుధ్య తలెత్తకుండా సానిటేషన్ వ్యవస్థను, తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్రమం తప్పకంపడా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్‌కు ఎక్కువగా ఆస్కారమున్నందు రోడ్లకిరువైపులా విరివిగా మొక్కలు నాటేలా చొరవ చూపాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద అవెనూ యప్లాంటేషన్ చేపడితే గ్రామపంచాయతీలకు ఆదాయం సైతం సమకూరేందుకు అవకాశముందన్నారు. అన్ని మండలాల్లో వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, వచ్చే రెండు మూడు నెలల పాటు ఎంతో అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమీషనర్ మకరంద్, ట్రేనీ కలెక్టర్ సంకేత్, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పకడ్బందీగా రుణమాఫీ చేయాలి

**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి:** అర్హులందరికి పకడ్బందీగా రుణమాఫీ చేయాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ షెడ్యూల్‌ను ప్రకటించిన సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి రైతు రుణ మాఫీపై తగు ఆదేశాలు జారీ చేశారు.

కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడంలో భాగంగా ప్రభుత్వ కుటుంబం యూనిట్‌గా తీసుకుని 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు పంట రుణాలు తీసుకున్న రైతులకు 3 విడుతల్లో గరిష్ఠంగా 2 లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ చేయడానికి చర్యలు చేపట్టిందన్నారు. మొదటి విడుతలో ఈరోజు లక్ష ఆలోపు పంట రుణాలు మాఫీ చేసేందుకు బ్యాంకర్లకు, వ్యవసాయశాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, మొదటి విడుతగా జిల్లాలో 49541 మంది రైతులకు 235.61 కోట్ల రూపాయలు మాఫీ వర్తిస్తుందన్నారు. ఎవరికైనా పంట రుణాలు మాఫీ జరగకుంటే జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబర్ 9966649838 నెంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ రైతులకు సూచించారు.



# కుక్క కాటు నుండి ప్రజలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కుక్క కాటు నుండి ప్రజలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక తెలిపారు. గత వారం రోజుల నుండి పట్టణము నందు వీధి కుక్కలను పడుతున్న క్రమములో, హుజురాబాద్ పట్టణము నందు ఒక వీధి కుక్క తేదీ: 17072024 రోజున సాయంత్రం పట్టణములోని సుమారు 29 మంది ప్రజలను కరవడం జరిగినది. తేదీ: 18072024 రోజున తెల్లవారుజామున అదే వీధికుక్క పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులు విధులకు వెళ్తున్న క్రమంలో కుక్క దాడి చేసి కరవడంతో సుమారు 6 పారిశుద్ధ్య కార్మికులు గాయపడ్డారు. అదే కుక్క డిసిఎంఎస్ కాంప్లెక్స్ మీదుగా వెళ్తుండగా పురపాలక సంఘము నుండి కుక్కలు పట్టే ప్రత్యేక సిబ్బంది దానిని పట్టుకోవడం జరిగినది. అదేవిధంగా, రెండు మూడు రోజుల వరకు కుక్కలను పెంచుకునేవారు తమ పెంపుడు కుక్కలను ఇంటిలోనే ఉంచుకోవాలని లేనిచో, వీధులలో వదిలితే కుక్కలు పట్టేవారు వాటిని పట్టుకొని గుర్తు తెలియని ప్రాంతానికి తరలించడం జరుగుతుంది. ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా రక్షించేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుచున్నదని, చిన్నపిల్లలు, పెద్దలు, వృద్ధులు కుక్కల బారిన పడకుండా ఉండేందుకు పిల్లలను వీధులలో ఒంటరిగా వదల వద్దనీ, కుక్క కాటు నుండి ప్రజలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుచున్నదని ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని హుజూరాబాద్ పురపాలక సంఘ చైర్ పర్సన్ శ్రీమతి గందె రాధిక తెలుపడం జరిగినది. స్థానిక ఏరియా ఆసుపత్రిలో కుక్కకాటుకు సంబంధించిన రాబిపూర్ ఇంజక్షన్లను మరియు మందులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ పురపాలక సంఘ చైర్ పర్సన్ శ్రీమతి గందె రాధిక ఆసుపత్రి అధికారులకు సూచించడం జరిగినది.

## సరస్వతీ శిశుమందిర్ విరాళం అందజేత



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ నగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు డాక్టర్ ప్రశాంతి రూ.50,000 విరాళం అందజేశారు. ఈ డబ్బులతో పాఠశాలకు అవసరమైన సౌండ్ సిస్టం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ విరాళాన్ని పాఠశాల సమితి అధ్యక్షుడు చక్రవర్తుల రమణాచారి, పాఠశాల అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్‌రావులకు అందజేశారు. ఈ సంధర్భంగా విరాళం అందజేసిన డాక్టర్ ప్రశాంతికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రాంత సేవా ప్రముఖ్ కోమల్ల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/చొప్పదండి:** విధ్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తు సిద్ధిస్తుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సిఐ ఏ.అశోక్ కుమార్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అనే అంశంపై విధ్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశలో చెడు అలవాట్లు ఉండడం వలన వారి జీవితంలో ఎన్నో సంఘటనలు చోటుచేసుకుని జైలు పాలవుతారన్నారు. గంజాయి మత్తు పదార్థాలను తీసుకోవడంతో వారి ఆరోగ్యం నశించిపోతుందన్నారు. ఫలితంగా అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. మత్తు పధార్థాలను సేవించి పట్టుబడిన వారికి ఆరు నెలల నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారని వివరించారు. ప్రతి విధ్యార్థి సన్మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు కీర్తిని గడించాలన్నారు. ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్ , హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుళ్లు అశోక్, అనిల్, స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశావర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే ఆఫీసులో వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆఫీసులో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రంగనవేని శారద మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు 15 రోజుల సమ్మె సంధర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఫిబ్రవరి 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎమ్మెల్యేల కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించినట్లు పేర్కొన్నారు. ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పనిభారంతో కాలమెల్లదీస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల సంధర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఎన్నికల హామలు నెరవేర్చి కనీస వేతనం 18 వేలు నిర్ణయించి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు, పెండింగ్‌లో రిజిస్టర్ బుక్కులు, యూనిఫామ్స్, గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ, పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు, ఎగ్జామ్స్ సందర్బంగా పనిచేసిన బిల్లులు, తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సరిత, సదాలక్ష్మి , సరోజలతో పాటు ఆసిఫ్‌నగర్, కొత్తపల్లి, కరీంనగర్ అర్బన్ మండలాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీని అమలు చేసినందుకు గాను కాంగ్రెస్ నాయకుడు గడ్డి శ్రీనివాస్ ఆద్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతు రుణమాఫీ చేసిన పాపాన పోలేదన్నారు. రైతు రుణమాఫీ ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతు ప్రభుత్వమని మరోసారి నిరూపితమయ్యిందన్నారు. కార్యక్రమంలో చింతల ఐలయ్య, గొర్ల సునీల్, సల్పల సాయిలు, నవీన్, ఐలయ్య తదితరులున్నారు.

## బాధితులకు అండగా నిలిచిన జనసేన

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దుస్స భారతి వారి కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా నిలిచింది. గురువారం వారితో కలిసి చిగురుమామిడి మండల రెవెన్యూ శాఖ అధికారులను కలిసారు. వారి భూ సమస్యను పరిష్కరించి కొత్తపట్టా పాస్ పుస్తకం ఇవ్వాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్బంగా రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి తగరపు శ్రీనివాస్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు గుండా సాయి చంద్, హుస్నాబాద్ మండల ఉపాధ్యక్షుడు కొలుగూరి అనిల్, మధు, మల్యాల అక్షయ్ తదితరులున్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని ఎమ్మార్వోకు వినతి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** సర్వే నెంబర్ 629లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమని కాపాడి నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్ జమ్మికుంట తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్బంగా సాగర్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని 629 సర్వేనెంబర్‌లో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తి ఆక్రమించుకుని కోట్లాది విలువైన కబ్జా చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్దం కావడం లేదన్నారు. ఇటు రెవెన్యూ, అటు మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి సర్వే నెంబర్ 629లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆద్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చిరించారు. జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, శనిగరపు తరుణ్, రాచపల్లి వంశీ, రాచపల్లి రజిని కుమార్, ముంజాల రాజేష్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన బుర్ర రాజు అనారోగ్యంతో మృతి చెందగా సంతోష్ నగర్ యువజన సంఘం సభ్యులు రూ.5600 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంధర్బంగా యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బుర్ర రాజు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వార్డులోని యువకులందరూ ఇచ్చిన విరాళాలతో రాజు కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. రాజు కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరాఉ. కార్యక్రమంలో చీకట్ల గంగరాజు, పిట్టల రాజు, చీకట్ల కనకరాజు, ఉత్తర్ల శ్రీనివాస్, బీనవేని రాజు తదితరులున్నారు.

## శాతవాహన మాజీ విసి అవినీతిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** శాతవాహన విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ మల్లేష్ సంకశాల మూడు సంవత్సరాల పదవీకాలంలో చేసిన నిధుల దుర్వినియోగం, అవనీతి, అక్రమ నియామకాలు, అక్రమ ప్రమోషన్లపై విజిలెన్స్ ఎంక్వైరీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శాతవాహన ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ ఫోరం, సామాజిక కార్యకర్తలు కోట శ్యాం కుమార్, బెల్లపు కరుణాకర్‌లు తెలంగాణ స్టేట్ విజిలెన్స్ కమిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ 2008లో గత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాతవాహన విశ్వవిద్యాలయంలో 2014 తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక రెగ్యులర్ ఉపకులపతిని 2021లో ప్రొఫెసర్ సంకషాల మల్లేష్‌ను నియమించిందన్నారు. తన పదవీకాంలో గత ప్రభుత్వ పెద్దులు బోయినిపల్లి వినోద్ కుమార్, బాల్కసుమన్ సిఫారులతో అండదండలతో అనేక నిధుల దుర్వినియోయంగ ,అవినీతి, అక్రమ నియామకాలు, అక్రమ ప్రమోషన్లు చేశారన్నారు. ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కి నాన్ టీచింగ్ సిబ్బందిని తనకు నచ్చిన వారిని ఇష్టారీతిలో పదుల సంఖ్యలో నియామకం చేశారన్నారు. యుజిసి నియమ నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టారీతిన రిటైర్డ్ అధ్యాపకులను అడ్జంక్ట్ ప్రొఫెసర్లను నియమించుకున్నారని తెలిపారు. యుజిజి 12 బి గుర్తింపు కోసం తప్పుడు నివేదికను సమర్పించి జాతీయ సంస్థను మోసం చేసి అక్రమంగా 12 బి గుర్తింపు పొందికక్షతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, అక్రమాలను ప్రశ్నిస్తారని ఐదుగురు కాంట్రాక్ట్ అధ్యాపకులను తప్పుడు ఆరోపణలతో తొలగించారని పేర్కొన్నారు. పలు అనేక విషయాలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, నిధులను రికవరీ చేసి విశ్వవిద్యాలయాలను కాపాడాలని కోరారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణ మాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలం మడిపల్లి నివాసి గాజుల పరశురాములు (43) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపం చెంది ఉదయం జమ్మికుంట రైల్వేస్టేషన్‌కి కొంత దూరంలో గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడాని పోలీసులు తెలిపారు. మృతునికి బార్య, ఇద్దరు పిల్లలున్నారు. బార్య అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి.తిరుపతి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆశాలకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ ఇవ్వాలి

**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా :** ఆశా వర్కర్లకు పని భారం తగ్గించి జాబ్ చార్ట్ ఇవ్వాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎమ్మెల్యే. క్యాంపు కార్యాలయాల ఎదుట ఆశా కార్యకర్తల 23 రకాల డిమాండ్లను నెరవేర్చాలని నిరసనలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయనికి సీఐటీయూ నేత సులోచన నేతృత్వంలో,ఆశ వర్కర్ల జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా నలు




మూలల నుండి తరలివచ్చిన ఆశాలను అక్కడికి వెళ్లి నిరసన తెలుపకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వకుండా వెళ్ళేదిలేదని ఆశాలు పట్టుబట్టడంతో జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ పోలీస్ సిబ్బంది కలుగ జేసుకుని కార్యాలయానికి కొంత దూరంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పీఏ కు ఇప్పించారు. ఆదివారం తో పాటు పండుగలకు సెలవులు లేవని ఆశా వర్కర్ల పరిస్థితి దయనీయంగా ఉందని వెంటనే హామీలను నెరవేర్చాలని జయలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు.. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయికంటి దివ్య, జీవ లక్ష్మి , లావణ్య, వసంత, భాగ్య లక్ష్మి , జయ, ప్రేమలత, మంజుల, సంధ్య, రూప తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** నవరణ చేసిన మూడు కొత్త చట్టాలపై అవగా హన కల్పించేలా కృషి చేస్తున్నామని బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పంద్రం శంకర్ అన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు న్యాయసేవా సంస్థ బోథ్ ఆధ్వర్యంలో గురువారం ఇచ్చోడలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలను కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యం దిశగా ముందుకు సాగాలనీ, చట్టాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలనీ పేర్కొన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనీ, క్రమ శిక్షణతో మెలగాలనీ, గురువులను గౌరవిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలనీ ఆకాక్షించారు. న్యాయ వ్యవ



స్థలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు నిరంతరం చర్చిస్తూ, ప్రజలకు వివరిస్తూ చైతన్యం పర్చుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపల్ కాళ్లే ఉత్తందాస్, వైస్ ప్రిన్సిపల్ సిడాం విశ్వనాథ్, న్యాయ వాదులు ఎట్టం రాములు, పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురవుతున్న గుత్ప, నిజాంసాగర్ ప్రధాన కాలువ గట్లు

**ప్రజాపక్షం/నందిపేట్ :** కొందరు భూ ఆక్రమణదారులు తమను ఎవరు పట్టించుకోవడం లేదని ప్రభుత్వ భూములు, గుట్టలు ఆక్రమించుకుంటున్నారు. ఈ భూములు సరిపోవని చివరికి ప్రధాన కాలువలను తవ్వుకుంటూ పొలాలుగా చేసుకుంటున్న సంఘటనలు నందిపేట్ మండలంలో కనపిస్తున్నాయి. నందిపేట్ మండలంలోనిపలు గ్రామాల్లో భూ ఆక్రమణ దారులు స్థానిక నాయకుల, ప్రజాప్రతినిధులకు మామూళ్ళ ఆశ చూపి లోబర్చుకుంటున్నారు. వీరి అండ దండలతో రెవెన్యూ అధికారుల సహకారంతో ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ భూములు, గుట్టలు ఆక్రమించుకొని చదును చేసి అమ్ముకుంటున్నారు. అడిగేవారు లేరని చివరికి సాగునీటి కాలువలను తవ్వి పంట పొలాలుగా మారుస్తున్నారు. నందిపేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోగల గుత్ప, నిజాంసాగర్ ప్రధాన కాలువను సైతం వదలడం లేదు. జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు కిమ్మనడం లేదు. గుత్ప ప్రధాన కాలువ కింద నందిపేట్, ఆర్మూర్, మాక్లూర్, మండలాలకు చెందిన సుమారు 36 వేల ఎకరాలు సాగవుతాయి. ఇలా కాలువ గట్లు తవ్వుకొనిపొలాలుగా మార్చితే కాలువకు గండ్లు పడే ప్రమాదం పొంచి ఉంది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. లేకుంటే ప్రధాన కాలువల పరిస్థితి ప్రశ్నార్థకంగా మిగిలిపోనుంది.

## పిట్లంలో రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పిట్లం:** తెలంగాణలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. పిట్లం మండలకేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపఠానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని మరోసారి రుజువైందన్నారు. జుక్కల్ నియోజకవర్గ ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావ్‌లకు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యత

**ప్రజాపక్షం/దండేపల్లి :** మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని దండేపల్లి ఎస్ఐ ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం దండేపల్లి ప్రభుత్వ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనార్థాలపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమాల్లో మాదకద్రవ్యాల వినియోగం అనేది యువత మనస్సులపై ప్రభావం చూపుతుందని, గంజాయి, డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్‌గా బావిస్తున్నారని అన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్న, విక్రయిస్తున్న సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసగోని శంకర్ గౌడ్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు..

## రైతు రుణ మాఫీ సంబరాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మొదటి దఫా రైతు రుణమాఫీ చేస్తున్నందున జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి రైతు వేదిక వరకు బైక్ ర్యాలీ బయలుదేరి రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు. రుణ మాఫీ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు రైతు వేదిక ముందు పాలాభిషేకం చేసి బాణాసాంచాలను పేల్చి రైతులతో కలిసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామ్ రెడ్డి, ఏఈవో అశ్విని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు భీమా సంతోష్, మాజీ సర్పంచులు గంగాధర్, సత్యనారాయణ గౌడ్, తిరుపతి రెడ్డి, ఒకటేష్, మాజీ ఎంపిటిసి లంబ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు మట్కారాయుళ్ల అరెస్ట్



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** జూలై 18 జిల్లా కమీషనర్ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారంతో ఏసీపీ టాస్క్‌ఫోర్స్ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సిఐ పురుషోత్తం, సిబ్బంది బోధన్ పట్టణంలో ఆన్‌లైన్ మట్కా తీసుకుంటున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నంపడి రూ.8680 లు రికవరీ చేసి తదుపరి చర్య నిమిత్తం ఎస్‌హెచ్‌ఓ బోధన్‌కు అప్పగించారు.

## తప్పు చేసిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం/నేరడిగొండ :** ఇటీవల జరిగిన రామభద్రపురంలో ఆరు నెలల చిన్నారిపై జరిగిన ఉయ్యాలలో ఊగుతున్న బాలిక పై అత్యాచారానికి తెగబడిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని ఉమెన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్టీ రమణ,డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హత్యలు హత్యాచారాలకు తీవ్ర నేరాలకు పాల్పడుతున్నా నిందితులను వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి శిక్షపడేటట్టు చేయాలని డిమాండ్ చేశారు.ఇవి జరగడానికి,గంజాయి,నీలి చిత్రాల ప్రభావం డ్రగ్స్ కు అలవాటుపడ్డ వ్యక్తులే చేస్తున్నారని అనేక కేసుల్లో నిరూపితమైందని వీటన్నింటినీ నియంత్రించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్,ఉపాధ్యక్షుడు సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు మంచి గుర్తింపు తేవాలి




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ప్రతినిధి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖకు మంచి గుర్తింపు తేవాలని జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జిల్లాకు కేటాయించబడిన ఇద్దరు నూతన ఎస్ఐలు రామకృష్ణ, నరేష్ లు గురువారం రోజు జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావుని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వారి గత నేపథ్యం గురించి అడిగి తెలుసుకుని ఇక్కడ జిల్లాకు, పోలీస్ శాఖకు మంచి గుర్తింపు తెచ్చే విధంగా విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం / బుగ్గారం :** బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం రైతు సంక్షేమం దిశగా ఆలోచించి రుణమాఫీ చేయడం ఎంతో మంచి ఆలోచన అని అన్నారు. తదనంతరం ఇంతకుముందున్న ప్రభుత్వాలు ఎవరూ కూడా 2లక్షల రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, యూత్ అధ్యక్షుడు సిగిరి అంజన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలీటిలో వేలం పాట



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం కార్యాలయంలో ఈ నెల 24న పలు అంశాలపై బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూలై 24 నుండి మార్చి 25 వరకు నిర్వహిస్తున్న శనివారం వారసంతతో పాటు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని 3,4,5 దుకాణాల హక్కులకై రూ.లు ఒక లక్ష దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని అదే విధంగా మేకల మండి నుండి హక్కులు పొందేందుకు రూ.లు 25వేలు దరావత్తు చెల్లించి వేలం పాడాలని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మున్సిపల్ కార్యాలయంలో 23వ తేదిన సాయంత్రం 5గంటల లోపు కమిషనర్ పేరిట డిడి చెల్లించాల్సిందిగా కోరారు.

## విద్యుత్ ఘాతంతో రెండు పాడి గేదెలు మృతి



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం విద్యుత్ వైర్లు తెగిపోయి రెండు పాడి గేదేలు కరెంట్ షాక్‌తో మృతి చెందాయి. మృతి చెందిన గేదేలు గ్రామానికి చెందిన రాజేశుని ప్రణీత్, రాజేశుని లింగన్నకు చెందినవి. కాగా రెండు గేదేలు సుమారు లక్షా 20వేలు విలువ ఉంటుందని రైతులు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతులు కోరారు.

## తీవ్రంగా విమర్శిస్తూ మానసిక ఒత్తిడి తెస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** తీవ్రంగా విమర్శిస్తూ మానసిక ఒత్తిడి తస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో జిల్లా విద్యాధికారి ఎన్‌వి.దుర్గాప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం అధికారికంగా మీడియాకు ప్రకటన విడుదల చేశారు. విశారత ఉపాధ్యాయుడు శంతన్, స్కూల్ అసిస్టెంట్ బాలయ్య, ఓమాజీలు తరచూగా తనపై వ్యక్తిగతంగా తప్పుడు ప్రకటనలు చేయిస్తున్నారన్నారు. తనను తన కుటుంబానికి మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. ఈనెల 1న రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తనపై జూలై 16 న పత్రికలద్వారా వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, తనతో పాటు కుటుంబ సభ్యులు మానసిక శోభకు, ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. వారి నుంచి తనకు ప్రాణాపాయం ఉందని, ఇక నుంచి ఏమైనా జరిగితే వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలుపడం విశేషం. ఇకపై అధికారులు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో చూడాల్సిందే.

# రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ నియోజకవర్గం లోని మహ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలకేంద్రాల్లోని రైతు వేదిక భవనాల్లో నిర్వహించిన రుణమాఫీ సంబరాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను రుణవిముక్తులను చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం నిర్వహించారు. ఆయన జుక్కల్ నియోజకవర్గ రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావ్‌లకు



ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన పార్టీగా చరిత్రలో నిలుస్తుందని సంతోషం వ్యక్తంచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 లో అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి 25 వేల చొప్పున నాలుగు దఫాల్లో లక్ష రూపాయలు మాఫీ చేస్తే అది వడ్డీలకే సరిపోయిందన్నారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురిచేసిన రోజులను ఎమ్మెల్యే గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేసి రైతులకు భరోసా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి :ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బైంసా :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో వారి తరుపున పోరాటం చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.గురువారం ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో తమ నిరసనల్లో భాగంగా ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా మాట్లాడారు.కరోనాకాలంలో ఆశ వర్కర్లు ఎంతో కష్టపడ్డారని వారి సేవలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.ఆశా వర్కర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.హామీలు విస్మరించిన ముఖ్యమంత్రి కాంగ్రెస్ సర్కార్ కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు.

## భావితరాలకు బాసటగా నిలవండి

**ప్రజాపక్షం/బైంసా :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాలకు బాసటగా నిలవాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు.గురువారం బైంసా పట్టణంలోని గోశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడురు.వాతావరణం కలుషితం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు,ప్రతి ఇంట మొక్కలను నాటాలన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఏక్ పెడ్ మాకే నామ్ పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్ధాపాల్గొన్నారు.

## పార్క్ పనులను పరిశీలించిన కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఎంపీడీవో ఆఫీస్ పక్కన నిర్మిస్తున్న పార్కును సందర్శించిన మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ VTDA నిధులు 2 కోట్ల రూపాయలు వెచ్చించి మున్సిపల్ పర్యవేక్షణలో నిర్మిస్తున్న ఎంపీడీవో ఆఫీస్ పక్కన గల పార్కు పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని ప్రజలకు, పిల్లలకు, వాకర్స్ కు ఆహ్లాదకరంగా ఉండేందుకు గతంలో మూల వాగు పక్కన పార్కును నిర్మించుకోవడం జరిగిందని ప్రజలకు మరింత దగ్గరగా అందుబాటులో ఉండే విధంగా పట్టణం నడిఒడ్డున ఎంపీడీవో ఆఫీస్ పక్కన పార్కును ఏర్పాటు చేయాలని మా పాలకవర్గం తరపున గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి విన్నవించడం జరిగింది. ఆయన అధికారులతో మాట్లాడి స్థలం మరియు నిధులు శాంక్షన్ చెయ్యడంతో పట్టణం లోని MPDO ఆఫీస్ పక్కన ప్రజలకు, పిల్లలకు, వాకర్స్ కు అందుబాటులో ఉండే విధంగా ఈ పార్కు ను నిర్మించుకోవడం జరిగిందని వారన్నారు. గౌరవ ప్రజాప్రతినిధులు మరియు అధికారుల చేతుల మీదుగా పార్కు ను ప్రారంభం చేసుకొని అందుబాటు లోకి రానున్నదనిఅన్నారు.

## అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న క్యాన్సర్ బాధితురాలు



**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** విధి ఆడుతున్న వింత నాటకంలో ఎన్నో రకాల రోగాలు, నొప్పులతో అల్లాడుతున్నా వారు కొందరు ఐతే, ఎన్నో ప్రమాదాలకు గురై శరీరక బాధలతో రోగాలతో సతమతం అవుతున్నారు మరికొందరు మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పెండెం బుచ్చయ్య భార్య భూలక్ష్మి క్యాన్సర్ వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతూ నరకయాతన అనుభవిస్తుందనీ బుచ్చయ్య తెలిపారు. కూలీ నాలీ చేసుకుంటు ఉన్నంతలో ఆనందంగా జీవనం సాగిస్తున్న వీరి మధ్యలో క్యాన్సర్ మహమ్మారి ప్రవేశించి వారి జీవితాలను చిన్న భిన్నంగా చేసింది. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ ఇంట్లో లేని కష్టాలను నష్టాలను తీసుకువచ్చిన క్యాన్సర్ వ్యాధినీ జయించేందుకు నిరుపేద కుటుంబం కొట్టుమిట్టాడుతోందనీ గ్రామ ప్రజలు చెప్తున్నారు. కటిక దారిద్రంలో ఉన్న కుటుంబం కావడంతో రోజువారి కూలికి వెళ్లే బుచ్చయ్య భూలక్ష్మి కి క్యాన్సర్ రావడంతో దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్నారు. ఇప్పటికీ స్థోమతకు మించి ట్రీట్మెంట్ కి ఖర్చు చేసిన ఫలితం శూన్యం కాగా, పెద్ద మనసుతో స్పందించి సాయం చేస్తే తప్ప క్యాన్సర్ బారి నుండి కోలుకోవడం కష్టమని ఎవరైనా దాతలు ఉంటే స్పందించి సాయం చేయగలరని ఆ నిరుపేదకుటుంబం, గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. సహాయం చేయాలనుకునే వారు ఫోన్ పే, మరియు గూగుల్ పే క్రింది నెంబర్ 9000431528 పెండం ప్రవీణ్ కి చేయగలరు. సహాయం చేయాలనుకునే వారు కూడా పెండం ప్రవీణ్ నెంబర్ సంప్రదించగలరు.

## భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించాలి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి :** భావితరాలకు సహజవాయువుతో కూడిన సమతుల్య వాతావరణాన్ని అందించాలని, ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల వార్డు నం.29 పెట్రోల్ పంపు ఏరియాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ శాసన మండలి సభ్యులు దండే విఠల్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్. అంజయ్య, చైర్ పర్సన్ షాహిద్ సుల్తానా లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు, అటవీ శాఖ, మెప్మా సిబ్బందిపాల్గొన్నారు.

## మత్తుకు దూరం.. చదువుకు దగ్గర :ఎస్ఐ

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** చదువుకునే దశ నుండే విద్యార్థులు క్రమశిక్షణతో అధ్యాపకులు బోధించే విద్యకు దగ్గరగా ఉంటూ, భవిష్యత్తును అంధకారమయం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ అన్నారు. ఈ మేరకు గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏరియాలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో గంజాయి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు స్నేహాల మాయలోపడి మహమ్మారి గంజాయి మత్తుకు బానిసలు కావద్దని, డ్రగ్స్ మాయలో పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం



కావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం అధ్యాపకులు, తల్లిదండ్రులు చెప్పే విషయాలను క్రమశిక్షణతో వింటూ వాటిని ఆచరిస్తూ ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. కళాశాల పరిసరాలు, ఇతర ప్రదేశాలలో డ్రగ్స్ సేవిస్తున్న, విక్రయిస్తున్న ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** సుస్థిర ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్‌పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని ఉద్యానవన అధికారిణి శాంతి ప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం కాగజ్‌నగర్ మండలంలోని మోసం, దహెగాం మండలంలోని పోలంపల్లి గ్రామంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా వ్యవసాయ క్షేత్రాలలో 6.50 ఎకరాల విస్తీర్ణంలో 371 ఆయిల్ పామ్ మొక్కలు నాటినట్లు ఆమె తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు అధిక సంఖ్యలో రైతులు ముందుకు రావాలని, ఈ సాగుతో సుస్థిరమైన ఆదాయం వస్తుందని



అన్నారు. సాంప్రదాయ పంటలతో పోలిస్తే ఇందులో అధిక దిగుబడి,అధిక ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతులకు ఉద్యాన శాఖ ద్వారా మొక్కలను ఉచితంగా అందజేయంతో పాటు నిర్వహణ కొరకు ఎకరానికి రూ. 2100, అంతర పంటలు సాగుకు ఎకరాకు రూ. 2100 నాలుగు సంవత్సరాల పాటు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాట్రిక్స్ ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ అధికారి గౌతమ్, రమేష్, రైతులు కారు, విఘ్నేష్, తన్నీరు సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ జన్నారం :** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రం లోనిఽ గురువారం రోజున పిఆర్‌టియు భవన్ లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కళాకారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లింగంపల్లి రాజలింగం, హనుమండ్ల మధు, కొండుకూరి రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ధూం ధాం కళాకారులను అన్ని విధాలుగా మోసం చేసిందని, కళాకారుల కుంటుంబాలు రోడ్డున పడ్డాయి కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన కళాకారులకు సారధిలో ఉద్యోగాలు కల్పించాలి ఇండ్లుఇండ్లస్థలాలు, షూరిటీ లేకుండా బ్యాంకు రుణాలు 10 లక్షలు అందించాలని, 45 సంవత్సరాలు నిండిన కళాకారులకు నెలకు 10 వేల పెన్షన్ అందించాలని, ఇందిరమ్మ రాజ్యంలో కళాకారులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి లక్ష్మ ణ్, సోమ సంధ్య, ఆకుల నరేష్, ఆవునూరు సత్యం, కోల వెంకటేష్, కోరుట్ల రాజేష్, మామిడిపల్లి అశోక్, నాగిని రాజేందర్, భోజన్న, కుదురుపాక నరేష్, కొల్లూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని జేఎన్టీయూ లో ప్రశాంతంగా ముగిసిన డీఎస్సీ ఆన్లైన్ పరీక్షలు



**ప్రజాపక్షం /రామగిరి :** తెలంగాణ రాష్ట్ర డీఎస్సీ ఆన్లైన్ పరీక్షలు గురువారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమయ్యాయి.భారీ బందోబస్తు మధ్య పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం పూట జరిగిన పరీక్షల్లో 100 మంది అభ్యర్థులకు గాను 78 మంది హాజరు కాగా 22 మంది్గైజరయ్యారు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంథని ఎస్ఐ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** అక్రమంగా ఇసుక రవాణా ఎవరు చేసినా కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ తో కలిసి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇసుక ట్రాక్టర్ ఓనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. సుల్తానాబాద్ తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఇసుక రవాణా చేసుకోవాలని నిబంధనలను అతిక్రమించి ఎవరు అక్రమంగా ఇసుక రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని ట్రాక్టర్ ఓనర్లకు తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,ఎస్ఐ శ్రావణ్ కుమార్ సూచించారు.

## అరెస్టు తప్పించుకోవడానికే ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం / చందుర్తి :** అరెస్టు నుండి తప్పించుకోవడానికి అఖిల్ అనే యువకుడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆత్మహత్యయత్నం చేశాడని చెందుర్తి సిఐ వెంకటేశ్వర్లు గురువారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో గత జనవరి 31న నమోదైన గంజాయి కేసులో నిందితుడుగా ఉన్న అఖిల్ ను బుధవారం చందుర్తి పోలీసులు అదుపులోకి తీసుకొని, వేములవాడ రూరల్ పోలీసులకు అప్పగిస్తున్న సమయంలో పథకం ప్రకారం తన అన్న ద్వారా బ్లేడ్ తెప్పించుకొని ఆత్మహత్యయత్నం చేశాడని అన్నారు. పోలీసుల విధులకు భంగం కలిగించి, పోలీసులను భయభ్రాంతులకు గురి చేసే చర్యలకు పాల్పడిన అఖిల్ పై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. యువత గంజాయి, మత్తు పానీయాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ ఎవరైనా అలాంటి కార్యక్రమాలకు పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై కాంగ్రెస్ సంబరాలు

## అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా పకడ్బందీ చర్యలు



**ప్రజాపక్షం /రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణ మాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీ పై బ్యాంకర్లుతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడత కింద మన జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న 23 వేల 986 మంది రైతుల రుణాల సోమ్మును ప్రభుత్వం ఈ రోజు జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణ మాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. మొదటి దశలో జరుగుతున్న రుణమాఫీ లబ్ధిదారుల జాబితా, పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితాతో లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంకు వారీగా రీకన్సైల్ చేయాలని, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు పూర్తి స్థాయిలో బ్యాంకులు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ తరపున సీనియర్ అధికారిని జిల్లాలో రుణమాఫీ గురించి వివరాలు అధికారిగా కేటాయించి ప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము సాఫీగా రైతులకు చేరేలా చూడాలని, ప్రతి మండల కేంద్రంలో బ్యాంకర్లు వ్యవసాయ అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సంబంధిత వచ్చే ఫిర్యాదులను 30 రోజులలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం. మల్లికార్జున్, డి.ఎ.ఓ. భాస్కర్, యు.బి.ఐ,ఎ.జి.ఎం. సురేష్, ఎస్.బి.ఐ, చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, కే.డి.సి.సి,డి.జి.ఎం. రోహిణి, టీ.జి.ఎం. అర్.ఓ, రవి, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన రైతుల రుణమాఫీ సంబరాలు



**ప్రజాపక్షం/వేములవాడ:**వేములవాడ రూరల్ మండలం, అర్బన్ మండలాల్లో అంబరాన్నంటిన రైతుల రుణమాఫీ సంబరాలు. హన్మాజీపేటలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన రూరల్ మండల మాజీ ఎంపిపి రంగు వెంకటేశం గౌడ్. అర్బన్ మండలం మారుపాక రైతు వేదిక వద్ద రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ముడికె చంద్రశేఖర్, రైతులు సంబరాలను ఘనంగా నిర్వహించారు. మరిపెల్లి గ్రామ రైతు వేదిక వద్ద రైతులకు రుణ మాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

### పెగడపల్లిలో



**ప్రజాపక్షం/పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతు రుణమాఫీ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో విగ్రహ కూడలిలో రైతులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతు వేదిక వరకు ర్యాలీగా వచ్చి వీడియో కాన్ఫరెన్స్‌లో నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాసుగంటి రాజేందర్ రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఏఈవోలు మల్లేశం, సరోజిని, నవీద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఒరుగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు చాట్ల భాస్కర్, గొగ్గూరి సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, కడారి తిరుపతి తదితరులున్నారు.

### కొత్తపల్లిలో



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ప్రభుత్వం రైతు రుణ మాఫీ ప్రకటించడంతో గ్రామాల్లో రైతులు పండగ చేసుకుంటున్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి సిఎం, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతులకు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, చామనపల్లి గ్రామ అధ్యక్షుడు శంకరయ్య, రైతులు, రైతు సమన్వయ నాయకులు తదితరులున్నారు.

### చొప్పదండిలో



**ప్రజాపక్షం/చొప్పదండి:** రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిన నిర్ణయంపై చొప్పదండి మండల కాంగ్రెస్ నేతలు సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం సీట్లు పంపిణీ చేసి టపాకాయాలు పేల్చారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీ ప్రక్రియను ఇచ్చిన మాట మేరకు అమలు చేయడం రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధి స్పష్టమవుతోందన్నారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కనుమల్ల రాజేశేఖర్, కడారి శంకర్, విద్యాసాగర్, సురేష్, నిట్టు వేణు తదితరులున్నారు.

### ఇచ్చోడలో



**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** ఆరుగాలం కష్టించే రైతన్నలకు పంట రుణాలను మాఫీ చేయడం ఎంతో అభినందనీయమని ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అసిఫ్ ఖాన్ అన్నారు. రైతులకు పంట రుణాలను మాఫీ చేస్తూ, వారికి విముక్తి కల్పించిన సీఎం రెవం త్ రెడ్డి ధన్యవాదలు తెలుపుతూ గురువారం బోరిగామ గ్రామంలో సీఎం ప్లెక్సి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ఒకేసారి రెండు లక్షణ రుణ మాఫీ దేశంలో తెలంగాణ రాష్ట్రం లో మినహా మరే రాష్ట్రంలో లేదని పేర్కొన్నారు. ప్రతి రైతును రుణ విముక్తి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రుణ మాఫీ పేరు తో గత ప్రభుత్వం, మాజీ సీఎం లాగా మాటలు చెప్పి రైతులను మభ్య పెట్టడం లేదన్నారు. రైతు రుణ మాఫీపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంద ని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట ప్రవీణ్ రెడ్డి, దేర ముత్యం రెడ్డి, రమణ రెడ్డి, ముస్కు గంగా రెడ్డి, ఫారుఖ్, కొప్పుల శంకర్, రజాక్, బద్దం నర్సింహరెడ్డి గ్రామ స్థులు, రైతులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** భారతదేశ చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని మండల కాంగ్రెస్ నాయకులు రైతులు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట తప్పకుండా ఏకకాలంలో రుణమాఫీ చేసి, రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఏకకాల సమర్పిచేసి రైతులను ఆదుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. రుణమాఫీతో రైతుల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు రైతులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రైతు వేదిక భవనంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులతో ఏర్పాటుచేసిన సంబరాలు సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి లావణ్య ఎంపీడీవో రాజేందర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, సింగిల్విండో చైర్మన్లు మోహన్ రెడ్డి అంజిరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర శేఖర్ రెడ్డి , పిఎసిఎస్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి ,నాయకులు నల్ల బాపు రెడ్డి, తోట సంతోష్ అల్లూరి శ్రీనివాస రెడ్డి, మహేష్ రెడ్డి , పవన్ ఆనంద్ నూతిపెల్లి రాజం, రైతు సంఘం నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నిజామాబాద్‌లో

**ప్రజాపక్షం/ నిజామాబాద్అర్బన్:** జిల్లావ్యాప్తంగా గురువారం నాటి మొదటి పేసులో రైతు రుణ మాఫీలో 225.62 కోట్ల రూపాయలు గాను 41,474 కుటుంబాలకు చెందిన 44,469 ఖాతాలకు రుణమాఫీ జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి వహీద్ తెలిపారు. గురువారం నాటి రైతు రుణమాఫీకి సంబంధించిన 50 వేల రుణాల నుండి లక్ష లోపు రుణాల రుణమాఫీకి సంబంధించిన వివరాలను తెలిపారు. జిల్లావ్యాప్తంగా నియోజకవర్గాల వారిగా చూసినట్లయితే బోధన్ నియోజకవర్గంలోని బోధన్ మండలంకు సంబంధించి 12026 ఖాతాలకు గాను 55.18 కోట్లతో ప్రథమ స్థానంలో ఉంది. అర్బన్ నియోజకవర్గం నుండి దక్షిణ మండలంలో 48 మంది రైతులకు గాను 0.42 కోట్ల రుణమాఫీ ఆఖరి స్థానంలో జరగనుంది.

### బాన్సువాడ లో



**ప్రజాపక్షం / బాన్సువాడ :** రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియలో భాగంగా లక్ష లోపు ఉన్న రుణాలను రుణమాఫీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాలకు గురువారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాలాభిషేకం నిర్వహించారు. దేశాయిపేటలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, హామీలో భాగంగా మొదటి విడత లక్షలోపు రుణాలను మాఫీ చేస్తూ రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రైతుల రుణాలను మాఫీ చేసి రైతులకు భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపి రాహుల్‌గాంధీలకు రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి రైతులు రుణపడి ఉంటారు

కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేష్ గుప్తా, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, నార్ల రవీందర్, ఎజాస్, పిట్ల శ్రీధర్, రెంజర్ల సాయిలు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ముత్తారంలో




**ప్రజాపక్షం /ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడం పట్ల సంబరాల్లో మునిగిపోయారు. రైతులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల 2 లక్షల రూపాయల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. తొలి విడత కింద లక్ష రూపాయలు మాఫీ కావటంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తుండగా.. ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ ఆవరణలో గల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ గలో కార్యకర్తలు, నేతల సంబరాలు మిన్నంటాయి. అక్కడినుండి ద్విచక్ర వాహనాలపై భారీగా ర్యాలీగా వచ్చి రైతు వేదికలో రైతులతో ఏర్పాటుచేసిన అధికారుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రైతులు, నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలకు పాలాభిషేకం చేశారు. అనంతరం భారీ ఎత్తున టపాసులు కాల్చి వేడుక చేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ..ప్రజా పాలన అంటే ఇదే అని.. రైతన్నలకు రుణ మాఫీ పండగ అని, ఈ దశాబ్దపు అతి పెద్ద వేడుక అంటూ నినాదాలు చేస్తూ రైతులు ఆనందోత్సవాలు జరుపుకోవడం శుభపరిణామం అన్నారు.

### బైంసాలో



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు అభిమానులు రైతు రుణమాఫీ చేసినందుకు పాలబీ షేకమ చేసి భారీ సంబరాలు జరుపుకోవడం జరిగింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క రైతు రుణమాఫీ కొరకు కేబినెట్లో పాల్గొన్న మంత్రి ప్రతి ఒక్కరికి రైతుల తరుపునుండి నాయకులు కాంగ్రెస్ అభిమానులు,ధన్యవాదములు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముధోల్ ఆధ్వర్యం పాల్గొన్న బ్లాక్ కమిటీ చైర్మన్ శంకర్ చెంద్రే రామ్ చెందార్ రెడ్డి,బైంసా మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,టి.జె.ఎస్ సర్ధార్ వినోద్,బైంసా మండల జనరల్ కార్యదర్శి గజన్నాథ్ పాటిల్,అల్మాస్,మాతిన్ ఖాన్,జాఫర్,సలీం,హేమంత్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బైంసా గోవర్ధన్,మాజీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ముధోల్ తాలూకా కంట్లే సాహెబ్ రావు అలాగే పాల్గొన్నారు.

### కుంటాలలో




**ప్రజాపక్షం/కుంటాల :** రైతులకు పంట రుణాలను మాఫీ చేయడం భారత దేశశానికే ఆదర్శమని ఉమ్మడి జిల్లా మాజీ జడ్ పీ చైర్మన్ జుట్టు అశోక్ అన్నారు.గురువారం కుంటాల మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబురాలు నిర్వహించారు.స్థానిక బస్టాండ్ లో బాణసంచా కాల్చారు.మిఠాయిలు పంచుకున్నారు.జై కాంగ్రెస్...జై జై రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,సోనియాగాంధీ,భట్టి విక్రమార్క,మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తూ,రైతు రుణమాఫీ తో రైతు లకు అండగా నిలిచిన కాంగ్రెస్ కు రైతులు జేజేలు పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కే.బుచ్చన్న,అశోక్ రెడ్డి,తూర్పాటి వెంకటేష్,సట్ల గజ్జరాం,జుట్టు లక్ష్మ ణ్,మహేందర్,రమణా గౌడ్,బక్కన్న,ఎగ్గం గణేష్,దిగంబర్,వివిధ గ్రామాల రైతులు,నాయకులు,వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు